కొడంగల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక



# పల్లె వెలుగు

తెలుగు దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

సబ్ ఎడిటర్ : మహేష్ యాదవ్: | సంపుటి :13 - సంచిక 168 | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | మంగళవారం 29- 10 - 2024 | పేజీలు : 8 | వెల - 2







## హైకోర్టును ఆశ్రయించిన కేటీఆర్ బావమరిది

- ఫామ్‌హౌస్ పార్టీ వ్యవహారంలో రాజ్ పాకాలకు నోటీసులు
- ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటికి నోటీసులు అతికించిన పోలీసులు
- తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని హైకోర్టులో రాజ్ పాకాల అత్యవసర పిటిషన్

**తెలంగాణ ప్రతినిధి , అక్టోబర్:-28. పల్లె వెలుగు న్యూస్**

ఫామ్‌హౌస్ పార్టీ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బావమరిది రాజ్ పాకాలకు బీఎన్‌ఎస్‌ఎస్ 35(3) సెక్షన్ ప్రకారం నోటీసులు జారీచేసినట్లు మోకిల పోలీసులు తెలిపారు. ఈ కేసులో విచారణకు నేడు హాజరు కావాలని అందులో పేర్కొన్నారు. రాకుంటే తదుపరి చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పోలీసులకు ఆయన అందుబాటులోకి రాకపోవడంతో మోకిల ఇన్‌స్పెక్టర్ పేరుతో రాయదుర్గంలోని ఓరియన్ విల్లాస్‌లో రాజ్ పాకాల నివాసానికి నోటీసులు అతి కించారు. విచారణకు రావా లంటూ పోలీసులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో హైకోర్టులో రాజ్ పాకాల అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులు తనను అక్రమంగా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తు న్నారని, తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని కోరారు. భోజన విరామం అనంతరం రాజ్ పాకాల పిటిషన్‌ను కోర్టు విచారించనుంది.




మాజీ మంత్రి విడదల రజిని వైసీపీకి గుడ్‌బై చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే జనసేనలోకి వెళతారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవలే జనసేనలో చేరిన బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా పవన్‌ను కలిసేందుకు విడదల రజిని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

విడదల రజిని రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి 2019 ఎన్నికల్లో తొలిసారి పోటీ చేశారు. ప్రత్యర్థిపై ఎనిమిది వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆ తర్వాత మంత్రి అయ్యారు. ఇక 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమిపాలవ్వడంతో ఒక్కొక్కరుగా టీడీపీ, జనసేన పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఇప్పుడు విడదల రజిని సైతం అదే బాటలో అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

### పొలిటికల్ ఎంట్రీ

2014 ఎన్నికల సమయంలో విడదల రజినీ ప్రత్తిపాటి పుల్లారావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అక్కడి నుంచి రజిని రాజకీయ ప్రస్తానం మొదలైంది. నిత్యం ప్రజల్లో ఉంటూ వారితో కలిసిపోయారు. రజిని తెలుగు, హిందీ, ఇంగ్లిష్‌లో చక చకా మాట్లాడటంతో ఆమె ప్రతిభను గుర్తించిన ప్రత్తిపాటి పుల్లారావు 2017లో వైజాగ్ లోని మహానాడులో రజినితో మాట్లాడించారు.

-మిగతా3లో

### నూతన ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన మంత్రి సవిత



3లో

### ఏపీలో పెట్టుబడులకు సంపూర్ణ అవకాశాలు



- ఎలక్ట్రిక్ వాహనాల తయారీకి అనుకూలతలు
- టెస్లా సిఎఫ్ఓ కు వివరించిన నారా లోకేష్
- ఆస్టిన్ లో లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఏపీ లో పెట్టుబడులకు సంపూర్ణ అవకాశాలు ఉన్నాయని అమెరికాలోని ఆస్టిన్ టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వివరించారు

-మిగతా3లో

### అభిమాన నేతకు పేద విద్యార్థిని తీపి జ్ఞాపిక...

- ఆనందంతో పొంగిపోయిన చంద్రబాబు
- చంద్రబాబు రేఖా చిత్రం గీసిన 8వ తరగతి విద్యార్థిని
- సచివాలయంలో చంద్రబాబుకు అందజేత
- తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్న చంద్రబాబు

3లో



### తమిళ హీరో విజయ్ కి కంగ్రాట్స్ చెప్పిన పవన్ కల్యాణ్

- గత ఫిబ్రవరిలో రాజకీయ పార్టీ ప్రకటించిన విజయ్
- నిన్న విక్రవండి సభతో రాజకీయ సమరశంఖం పూరించిన వైనం
- శత్రువు ఎవరు, మిత్రులు ఎవరో చెప్పిన దళపతి
- సోషల్ మీడియాలో స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం

3లో




### మోదీ నాలుగవసారి ప్రధాని అవుతారు... బీహార్ సీఎం నితీష్ కుమార్

- నాలుగోసారి ప్రధాని చేసేందుకు కట్టుబడి పనిచేయాలని పార్టీ నేతలకు పిలుపు
- మోదీ ప్రధాని అయిన నాటి నుంచి ప్రత్యేక ప్రేమను చూపుతూ మద్దతిస్తున్నారని ప్రశంస
- ఇటీవల జరిగిన ఎన్డీయే భేటీలో ఆసక్తికర వ్యాఖ్యలు

3లో







**కృష్ణా జిల్లా ప్రతినిధి , అక్టోబర్:-28. పల్లె వెలుగు న్యూస్**

ఆంధ్రప్రదేశ్ లో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినప్పటికీ కొంత మంది అక్రమార్కులు మాత్రం రెచ్చిపోతున్నారు. యథేచ్ఛగా ఇసుక తరలిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. ఇదేమిటని అక్రమార్కులను ప్రశ్నిస్తే దాడులు చేస్తూ ప్రాణాలు తీసేంత పని చేస్తున్నారు. వైసీపీ హయాం నుంచీ అక్రమ రవాణాకు అలవాటు పడిన కేటుగాళ్లు ఆ పని మానేందుకు ససేమిరా అంటున్నారు.ఇసుక ఉచిత పంపిణీ పథకం ప్రారంభం రోజున ఆ తర్వాత పలు సందర్భాల్లోనూ ఇసుక అక్రమ తరలింపుపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్టీ నేతలు ఎవరూ ఇసుక జోలికి వెళ్లొద్దని స్పష్టంగా చెప్పారు. పార్టీకి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని సూచించారు. అలాగే ఇతరులెవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

3లో

## మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

### నగరపాలక కమిషన్ రవీంద్రబాబు




**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో......**నగరంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 21 ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారుల నుండి కమిషనర్ ఫిర్యాదులు స్వీకరిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, ఆరోగ్యధికారి కె.విశ్వేశ్వర రెడ్డి, ఎంఈలు సత్యనారాయణ, శేషసాయి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, డిపిఓ ఉమేష్, తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించాలి - సీఐటియు.



**బేతంచెర్ల అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** బేతంచెర్ల నగర పంచాయితి పారిశుద్ధ్య,ఇంజనీరింగ్, మరియు పర్మినెంట్ కార్మికులుగా పనిచేస్తూ దీర్ఘకాలికంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై.ఎల్లయ్య, సిఐటియు మండల నాయకులు వై.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం కార్మికులతో కలిసిధర్నా నిర్వహించారు.అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ ప్రజారోగ్యం, పర్యావరణం, నగర పంచాయతీ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు సేవలు చేస్తున్నారని, అయితే కార్మికులకు చట్టబద్ధమైన భద్రత సౌకర్యాలు కల్పించాలని, రక్షణ పరికరాలు, పనిముట్లు, యూనిఫాంలు, చెప్పులు, సబ్బులు, నూనెలు సకాలంలో ఇవ్వాలని, అదే విధంగా క్యాజువల్, జాతీయ సెలవులు పక్కగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉండేటువంటి మూడు నెలల జీతాలు కార్మికులకు వెంటనే ఇవ్వాలని కోరారు.మరణించిన కార్మికుల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికుల జీతాలు నిర్ణయం మొదలగు వాటికి వెంటనే జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గతంలో పలుమార్లు వినిపించినా,సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని, ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన పోరాటాలతో సమ్మెకు పూనుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.అనంతరం నగర పంచాయతీ కమిషనర్ కు పలు సమస్యలతో కూడిన వినతి పత్రం ను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు,పారిశుద్ధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లా సి ఐ టీ యూ కార్యాలయం నందు 104 యూనియన్ మీటింగ్ జరిగినది.ఈ మీటింగ్ కు సి ఐ టీ యూ గౌరవ అధ్యక్షులు నాగరాజు పాల్గొన టీవీడం జరిగింది. ఈయన మాట్లాడుతు 104సేవలను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పి హెచ్ సి ల ద్వారా నిర్వహించాలి, మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి మరియు ఉద్యోగులకు రావలసిన ఇంక్రిమెంట్లు ఏరియర్స్ రూపంలో చెల్లించాలి, పి యఫ్, ఈ ఎస్ ఐ సక్రమంగా అమలు చేయాలి, 104 పనిచేస్తున్న డి ఈ ఓ లకు వెయిటజ్ మార్కులు కల్పించి ప్రభుత్వ నియామకలలో ప్రాధాన్యత కల్పించాలి. వాహనాలా మరమ్మతుల, డి ఈ ఓ లకు స్టేషనరీ కి సంబంధించి పేమెంట్ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు జగదీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కోశాధికారి మహేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

### ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**ఆదోని ప్రతినిధి , అక్టోబర్:-28. పల్లె వెలుగు న్యూస్** పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.

**మండలాల నుంచి వచ్చిన సమస్యలు కొన్ని. :-**

1. ఆదోని మండలం దానాపురం గ్రామంలో సర్వేనెంబర్ 191, 191 - 3 నందు ఉన్న పట్టా భూములు ఆన్లైన్ నందు ఇనామ్ భూములుగా నమోదైనవి దయతో విచారణ చేసి ఆన్లైన్ నందు పట్ట భూములుగా నమోదు చేయవలసినదిగా దానాపురం గ్రామానికి చెందిన హనుమేష్ అర్జీ సమర్పించుకున్నారు.
2. ఆదోని మండలం నెట్టకల్ గ్రామంలో ప్రభుత్వ రోడ్డు స్థలం నందు ఆక్రమణ చేసుకొని మరుగుదొడ్డి నిర్మాణం చేసుకున్నారు. ప్రస్తుతం సదరు స్థలం నందు రాస్తాకు సమస్య అయినది దయతో విచారణ చేసి ఈ యొక్క సమస్యను పరిష్కరించవలసినదిగా నెట్టకల్ గ్రామానికి చెందిన సంజీవరెడ్డి అర్జీ సమర్పించుకున్నారు.
3. పెద్దకడబూరు మండలం మురవాణి గ్రామానికి చెందిన గడిగే బజారుకి సంబంధించి సర్వే నంబర్ 422 ఏ నందు 0.92 సెట్లు భూమి, సర్వే నంబర్ 434 నందు 1.40 ఎకరాల మరియు సర్వే నంబర్ 634 ఏ నందు 0.80 సెంట్ల భూమి మొత్తం 3.64 ఎకరాల భూమి పెద్దల నుండి సంక్రమించినది. ప్రస్తుతం సదరు భూమికి సంబంధించి పట్టదారు పాస్ పుస్తకం మంజూరు చేయవలసినది గా అర్జీ సమర్పించుకున్నారు.
4. ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామానికి చెందిన కృష్ణయ్యకు సంబంధించి గుడికళ్ గ్రామం నందు సర్వే నంబర్ 219 నందు 0.14 సెంట్ల భూమి వారసత్వంగా సంక్రమించినది. సదురు భూమికి సంబంధించి సర్వే చేసి మరియు ఆన్లైన్ నందు నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని అర్జీ సమర్పించుకున్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వాయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, డి.ఎల్.డి.పి.వో, నూర్జహాన్, డి ఎల్ డి వో ప్రభాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కుమార్ , ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆసుపత్రి లో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి

### కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల రేడియాలజీ విభాగంలో ఫ్యూజి సి.ఆర్.రీడర్ ప్రింటర్ ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.సి.ప్రభాకర రెడ్డి,



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో........**కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల రేడియాలజీ విభాగంలో ఫ్యూజి సి.ఆర్.రీడర్ ప్రింటర్ ను ఆసుపత్రి సూపరిండెంట్ చొరవతో తిరుపతి (%ూ౦==%) ప్రభుత్వ ఆసుపత్రిలో అదనంగా ఉన్న ఫ్యూజి సి.ఆర్.రీడర్ ప్రింటర్ ను అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడి మా ఆసుపత్రిలో పేషెంట్ల రద్దీ దృష్ట్యా మాకు కేటాయించమని అడిగిన వెంటనే వారు స్పందించారు, అనంతరం వారు మాకు అందించడం జరిగిందని అన్నారు.

ఈ మిషన్ల ద్వారా పేషెంట్లకు తొందరగా ఎక్స్రే ఫిలిమ్స్ ప్రింట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.

దీని ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలియజేశారు. ఆసుపత్రి లో అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి అని అన్నారు.

పేషెంట్లకు ఈరోజు నుండి సి.ఆర్.రీడర్ ప్రింటర్ సేవలు అందుబాటులోకి రానున్నాయి అని అన్నారు.

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేయడమే నా లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమానికి రేడియాలజీ విభాగపు వైద్యులు, డా.హరినాథ్, డిప్యూటీ సివిల్ సర్జన్, డా.వెంకటరమణ, చీఫ్ రేడియోగ్రాఫర్, శ్రీ.రామసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నట్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.సి.ప్రభాకర రెడ్డి, తెలిపారు.

# అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవు

### ఎప్పటికప్పుడు లాగిన్ చెక్ చేసుకుంటూ అర్జీలను పరిశీలించాలి అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.......**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీల పరిష్కారంలో గడువు దాటితే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను హెచ్చరించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు..ఈ సందర్భంగా ఆదోని లో నీటి సరఫరాకు సంబంధించి వచ్చిన అర్జీ పరిష్కారంలో గడువు దాటడంపై కలెక్టర్ ఆదోని మున్సిపల్ కమీషనర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో గడువు దాటకూడదని ఎన్నో సార్లు సమావేశాల్లో, వీడియో కాన్ఫరెన్స్ లో చెప్పినప్పటికీ మళ్లీ గడువు దాటిన తర్వాత అర్జీ పరిష్కరించడం ఏంటి అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన సంబంధిత సెక్రటేరియట్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో గడువు దాటితే సహించేది లేదని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.

లాగిన్ లో అర్జీలను ఓపెన్ చేసి చూడని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఏడు రోజులైనా ఓపెన్ చూసి చూడరా అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.. వెల్దుర్తి, కృష్ణగిరి మండల వ్యవసాయ అధికారులు, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ వద్ద ఏడు రోజులైనా అర్జీ చూడలేదని, వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి, డిఆర్వో లను ఆదేశించారు. అలాగే ఆదోని ఎంపిడిఓ వద్ద దరఖాస్తులు వచ్చి ఐదు రోజులు అయినా ఓపెన్ చేయలేదని ఎంపిడిఓకు నోటీసులు ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈఓను కలెక్టర్ ఆదేశించారు. అలాగే మిగిలిన అధికారులు కూడా ఎప్పటికప్పుడు లాగిన్ చెక్ చేసుకుంటూ అర్జీలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.



ఆర్డీఓ పత్తికొండ, ఆర్డీఓ కర్నూలు, డిపిఓ, సబ్ కలెక్టర్ ఆదోని , వ్యవసాయ శాఖ, పంచాయతీ రాజ్ ఈ ఈ, పత్తికొండ సర్వేయర్, డిఐజి కర్నూలు, ఆర్జేడీ కర్నూలు, ఎమ్మిగనూరు ఎస్డిపిఓ ల వద్ద 33 అర్జీలు రీఓపెన్ అయ్యాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..

అలాగే సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఇంకా 28 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటికి ప్రాధాన్యతనిచ్చి, నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..

సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# యురేనియం తవ్వకాలు ఆపి ప్రజల ప్రాణాలు కాపాడండి

### సురేంద్ర నాయుడు

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో....**

కర్నూలు జిల్లాలో యురేనియం తవ్వకాలు ఆపాలని రైతులు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. గత ప్రభుత్వ హాయంలో మీ పోలాల్లో బొర్లు వేస్తామని చెప్పి బొర్లు వేశారని ఇప్పుడు వారు వచ్చి యురేనియం తవ్వకాలు చేస్తున్నామని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**దేవనకొండ మండల బేతపల్లి,కోటకొండ,** చెల్లెలిచెలిమల,కప్పట్రాళ్ళ,మదాపురం,గుండ్లకొండ, జిల్లడబుడకల గ్రామాల్లో 6.8 హెక్టార్లలో యురేనియం తవ్వకాలు చేస్తున్నట్లు రైతులు తెలిపారు. యురేనియం తవ్వకాలు చేస్తే తాము అన్ని విధాల నష్టపోతామని




అధికారులు వెంటనే స్పందించి యురేనియం తవ్వకాలు నిలిపివేయాలని రైతులు కోరారు. ఎట్టి పరిస్థితుల్లో తవ్వకాలను తమ గ్రామాల్లో జరగనివ్వమని రైతులు హెచ్చరించారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ కు స్పందన




కార్యక్రమంలో రైతులు వినతిపత్రం అందించారు. అనంతరం గాంధీ విగ్రహం దగ్గర ధర్నా ఈ కార్యక్రమంలో సురేంద్ర నాయుడు. కప్పట్రాళ గ్రామం. గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హతకు మించి చికిత్సలు చేస్తే కఠిన చర్యలే

### ప్రభుత్వ వైద్యాధికారిని: వాణిశ్రీ

**ప్యాపిలి అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** అర్హతకు మించి వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ వాణిశ్రీ అన్నారు. సోమవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు



పట్టణంలోని ఆర్ఎంపీ క్లినిక్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన గ్రామీణ వైద్యుడు సాయన్న ప్రథమ చికిత్స కేంద్రంలో, మెడికల్ షాప్ లో డాక్టర్ వాణిశ్రీ తన సిబ్బందితో తనిఖీ చేయగా మెడికల్ షాప్ నందు కాలం చెల్లిన మందులు ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఆర్ఎంపి వైద్యుడు వరుణ్ ప్రతిమ చికిత్స కేంద్రం నందు క్లినిక్ నందు తనిఖీ చేసి అర్హతకు మించి వైద్యం చేయకూడదని ప్రజల ప్రాణాలతో వైద్యం పేరుతో చెలగటమాడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు ఎల్ రాఘవేంద్ర గౌడ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు .



# జగన్‌కు బై..బై! జనసేనలోకి విడదల రజిని!

**జనసేన తీర్థం పుచ్చుకోనున్న రజిని!**

మాజీ మంత్రి విడదల రజిని వైసీపీకి గుడ్‌బై చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే జనసేనలోకి వెళతారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇటీవలే జనసేనలో చేరిన బాలినేని శ్రీనివాసరెడ్డి ద్వారా పవన్‌ను కలిసేందుకు విడదల రజిని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా బాలినేని శ్రీనివాస రెడ్డి.. రజిని కలిసి చర్చించినట్లు సమాచారం. అయితే ఈ విషయంలో విడుదల రజిని అనుచరులు రియాక్ట్ అవుతున్నారు. పార్టీ మార్పు లేదంటూ వారు చెబుతున్నారు.

అందులో విడదల రజినీ తన ప్రసంగంతో చంద్రబాబు దృష్టిని ఆకర్షించింది. దీంతో ఒక్కసారిగా రజిని పేరు మారుమోగిపోయింది. ఇప్పటికీ అందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతూనే ఉంటాయి. ఇలా ఓ వైపు పాపులారిటీ తెచ్చుకుంటూనే మరోవైపు విఆర్ ఫౌండేషన్ పేరుతో సేవా కార్యక్రమాలు చేపట్టారు. దీంతో 2019 ఎన్నికల్లో తనకు చిలకలూరిపేట నుంచి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. కానీ తనకు టికెట్ ఇవ్వలేనని చంద్రబాబు చెప్పేశారు.

**వైసీపీలో చేరిక**

దీంతో విడదల రజినీ కీలక నిర్ణయం తీసుకున్నారు. వెంటనే వైసీపీ పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. తొలి ఎన్నికల్లోనే టీడీపీ అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావుపై 8000 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇక అదే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన విడదల రజినీని 2022 ఏప్రిల్ 11న జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఆమెకు వైద్య ఆరోగ్య శాఖల మంత్రిగా అవకాశం ఇచ్చారు.

# ఏపీలో పెట్టుబడులకు సంపూర్ణ అవకాశాలు

సోమవారం టెస్లా కేంద్ర కార్యాలయ సందర్శన కోసం ఆస్టిన్ కు నారా లోకేష్ చేరారు.ఆస్టిన్ ఎయిర్‌పోర్టులో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులుతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసినట్లు నంద్యాల కు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడు ఏవీఆర్ ప్రసాద్ తెలిపారు.అనంతరం ఎయిర్ పోర్ట్ నుండి నారా లోకేష్ బయలుదేరి ఆస్టిన్ లోని టెస్లా కేంద్ర కార్యాలయాన్ని సందర్శించారు.అంతర్జాతీయంగా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలు, అనుకూలతలను టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాకు నారా లోకేష్ వివరించారు.విజనరీ లీడర్ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వాన 2029 నాటికి ఎపిలో 72 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,తమ లక్ష్యసాధనకు టెస్లా వంటి అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల సహాయ,సహకారాలు కోరుకుంటున్నామని లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా లో టెస్లా %జుం% తయారీ, బ్యాటరీ ఉత్పత్తుల యూనిట్ల ఏర్పాటుకు అనుకూల ప్రదేశంగా ఉంటుందని టెస్లా సిఎఫ్ఓ వైభవ్ తనేజాకు వివరించారు. అనంతరం నారా లోకేష్ ఆస్టిన్ నుంచి బయలుదేరి డాలస్ చేరుకున్నారు. పెరోట్ గ్రూప్ అండ్ హిల్‌వుడ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రాస్ పెరోట్ జూనియర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ డల్లాస్ లో భేటీ అయ్యారు. పెరోట్ జూనియర్ రియల్ ఎస్టేట్, టెక్నాలజీ, డాటా సెంటర్, ఎనర్జీ రంగాల్లో విభిన్న పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు. "ఇన్నోవేటివ్ రియల్ ఎస్టేట్ %డ% పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో మీ వినూత్న విధానాలు మా రాష్ట్ర ఆర్థిక వృద్ధి, స్థిరత్వానికి తోడ్పడతాయి. మీ దార్శనిక ప్రాజెక్టులైన అలయన్స్‌టెక్సాస్ వంటివి ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల వృద్ధి వ్యూహంతో బాగా సరిపోతాయి. అలయన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి చేయడానికి ఎపిలోని తీరప్రాంతంలో అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఎపిలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించండి. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించండి." అని రాస్ పెరోట్‌ను మంత్రి నారా లోకేష్ కోరారు.పెరోట్ గ్రూప్ 27,000 ఎకరాల మాస్టర్-ప్లాన్డ్ కమ్యూనిటీ అలయన్స్ టెక్సాస్‌ను అభివృద్ధి చేసి గుర్తింపు పొందిన సంస్థగా ప్రఖ్యాతిగాంచింది. అలయన్స్ టెక్సాస్ తరహాలో పారిశ్రామిక, లాజిస్టిక్ పార్కులను అభివృద్ధి



చేయడానికి ఎపిలోని తీరప్రాంతంలో అనువైన వాతావరణం నెలకొని ఉందని, ఈ ప్రాజెక్టుల్లో భాగస్వామ్యం కావాలని నారాలోకేష్ కోరారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లు, పెద్ద పట్టణాల అభివృద్ధిలో సహకారం అందించాలని ఏపీ అభివృద్ధి విజన్ పై పెరోట్ గ్రూప్ కు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ వివరించారు. అమెరికా పర్యటనలో ఉన్న నారా లోకేష్ ను నంద్యాలకు చెందిన ఎన్నారై లు లీలా రమేష్, హిమేష్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు.

# నూతన ఆర్టీసీ బస్సులు ప్రారభించిన మంత్రి సవిత



**అనంతపురం ఛీఫ్ బ్యూరో అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణం కేంద్రం ఆర్టీసీ బస్ డ్ వద్ద నూతన రెండు ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన మంత్రి ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ

గత ప్రభుత్వం పది లక్షల కోట్లు అప్పు చేసినా, మౌళిక వసతులు కోసం రూపాయి ఖర్చు పెట్టలేదు. రోజు లక్షల మందిని చేరవేసే ఆర్టీసీలో కొత్త బస్సులు అనేవి కొనకుండా వదిలేసారు.కూటమి ప్రభుత్వం రాగానే, ఆర్టీసీ ప్రయాణికులకు ఇబ్బందులు లేని ప్రయాణం కోసంముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా 400 కొత్త ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేసారని మంత్రి సవిత తెలియచేసారు. ఇందులో ఒక బస్సు పెనుకొండ నుండి తిరుపతికి మరొక బస్సు పెనుకొండ నుండి కర్నూల్ కు తిరుగుతాయని మంత్రి తెలియజేశారు అదేవిధంగ ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వంలో



మరిన్ని సర్వీసులను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలియచేసిన మంత్రి సవిత. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పరిమాణ చరిత్రతో మొదలై పరిణామ చరిత్రకు..

చరిత్రలో తమకు లభించిన స్థానమేమిటన్న ప్రశ్న దాదాపు అన్ని అస్తిత్వ సమూహాలూ వాదాలను నిర్మించుకోవడానికి కారణమైంది. తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమం కూడా ఆ ప్రశ్న వేసుకుంది. సాహిత్యచరిత్రలో తమ ప్రాతినిధ్యం గురించి మరింత ఎక్కువగా మథన పడింది. తెలంగాణ ప్రాచీన సాహి త్యాన్ని చరిత్రీకరించి 'ముంగిలి' లో నిలబెట్టిన కవి, రచయిత డాక్టర్ సుంకిరెడ్డి నారాయణ రెడ్డి.. తెలుగు సాహిత్యచరిత్రల రచనాచరిత్ర అధ్యయనంలో భాగంగా కె.శ్రీనివాస్ ఆయనతో జరిపిన సంభాషణ ఇది.

తెలుగుసాహిత్యచరిత్ర మీద సమగ్రమైన తెలంగాణవాద విమర్శ ఉన్నదా?

సమగ్రమో కాదో కానీ, అలాంటి విమర్శ ఖచ్చితంగా ఉంది. విస్మృతి, వివక్ష, కాంట్రిబ్యూటరీ కోణాల నుంచి, తనదైన ప్రస్థాన కోణం నుంచి, ఆ విమర్శ ఉన్నది.

1. మొదటి విమర్శ, సురవరం ప్రతాపరెడ్డిది. గోలకొండ కవుల సంచిక సంపాదకీయంలో దాన్ని చూడవచ్చు. 'నవ్యాంధ్ర సాహిత్య వీథులు'పై ఆయన చేసిన సమీక్షలోనూ ఉంది. 2. దేవులపల్లి రామా నుజ రావు వ్యాసాల్లో ఉంది. 3. వానమామలై వరదాచార్యులు రాసిన ఒక వ్యాసంలో ఉంది. 4. మీరు, నేను, సంగిశెట్టి శ్రీనివాస్, కాసుల ప్రతాపరెడ్డి రాసిన వ్యాసాల్లో ఉంది. వీటన్నిటినీ క్రోడీ కరిస్తే అది సమగ్ర తెలంగాణ వాద విమర్శ అవుతుంది.

తెలంగాణ రచయితలకు తెలుగు సాహిత్యచరిత్రలో లభించిన పరిగణన ఎటువంటిది?

ప్రాచీన సాహిత్యంలో పాల్కుర్కి, పోతన, గోనబుద్ధారెడ్డిలాంటి కొద్దిమందే పరిగణన పొందింద్రు. నూతన కవి సూరన, చరిగొండ ధర్మన, కాణాదం పెదసోమన, భైరవ కవి, తెలంగాణ నుంచే అత్యధికంగా వెలువడిన కులపురాణాలు, వీరగాథలు, కీర్తన, తత్వకవులు పరిగణన పొందలేదు. ఆధునిక సాహిత్యంలో, కొద్దిగా సురవరం, వట్టికోట, కొంత విస్తృతంగా కాళోజీ, దాశరథి, సినారె లాంటి కొద్దిమందే పరిగణన పొందింద్రు. 1965 నుంచి ముఖ్యంగా 1970 నుంచి తగినంతగా, తగినంత మంది పరిగణన పొందింద్రు. వానమామలై సోదరులు, ఒద్దిరాజు సోదరులు, మామిళ్ల రామగౌడ్, గంగుల శాయిరెడ్డి, భాస్కరభట్ల లాంటి చాలా మంది ఊసే లేకుంట పోయింద్రు.

తెలంగాణ స్థలాలు, తెలంగాణ కథావ్యక్తులు, తెలంగాణ రాజ్యాలు సాహిత్యచరిత్రలో ఎటువంటి ప్రాతినిధ్యాన్ని పొందాయి?

"ఇప్పటికీ తెలంగాణకు చారిత్రక ప్రతీకలు కొదవే. ముఖ్యంగా చారిత్రక నాయకులు, యుద్ధాలు, ఘనమైన చారిత్రక దశ వంటివే లేవు" అని దాగ్మార్ బెర్న్ స్టార్ఫ్ అనే ప్రసిద్ధ పరిశోధకుడు రాసినాడు. తెలంగాణ తగినంత ప్రాతినిధ్యం పొందలేదని చెప్పటానికి ఈ మాటలు గొప్ప నిదర్శనం.

'విజయనగరం' అంత పొందకపోయినా ఓరుగల్లు ఒక్కటే తగినంత ప్రాచుర్యాన్ని పొందింది. అమరావతి ప్రాచుర్యం కోటిలింగాలకు దక్కలేదు. వేములవాడ, రాచకొండ, దోమ కొండ, పాపన్న పేట, హైద్రాబాద్ (గోల్కొండ).. ఇలాంటి వాటి సంగతి సరే సరి.

ప్రతాపరుద్రుడు, రుద్రదేవుడు, గణపతిదేవుడు, అనపోతా నాయకుడు, లింగమనీడు, కులీ కుతుబ్ షా- ఇలాంటి వారికి- రెడ్డి రాజులకు లభించిన స్థానం కూడ లభించలేదు. నా రచనలు 'ముంగిలి', ' తెలంగాణ చరిత్ర' ల ముగింపు అధ్యాయాలలో ఈ అంశాలను వివరించాను.

తెలంగాణ వైపు నుంచి సాహిత్యచరిత్ర ఎట్లా ఉండాలని భావిస్తారు?

**తెలుగు సాహిత్యాన్ని తెలంగాణ సాహిత్యం ఎట్లా** సుసంపన్నం చేసిందీ తెలుపుతూనే, అంటే, కాంట్రిబ్యూటరీ, అంటే దోహదకారి చరిత్రగా ఉంటూనే తెలంగాణ చేసిన తనదైన ప్రత్యేక ప్రస్థానాన్ని తెలిపేదిగా తెలంగాణ వైపు నుంచి సాహిత్యచరిత్ర ఉండాలని అనుకుంటున్న.

సామాజిక, తదితర అస్తిత్వాల నుంచి సాహిత్యచరిత్రపై అనేక ప్రశ్నలు వచ్చాయి. తెలంగాణవాదం నుంచి తగినన్ని ప్రశ్నలు వచ్చాయని భావిస్తున్నారా?

వచ్చినయి కదా! మీ మొదటి ప్రశ్నకు చెప్పిన జవాబులోనే ఆ ప్రశ్నలు కూడా ఇమిడి ఉన్నాయి. అయితే, ప్రశ్నల స్వభావంలో మౌలికమయిన భేదం ఉంది. స్త్రీ, దళిత, బహుజన అస్తిత్వాల ప్రశ్నలు వివక్షకు, అణచివేతకు సంబంధిం చినవి. అవి కేవలం సాహిత్య చరిత్ర కారులపై ఎక్కుపెట్ట బడినవి కావు. సాహిత్య సృజనకారులతో సహా మొత్తం సమాజంపై ఎక్కుపెట్టబడినవి. అందువల్ల, వాట్లిలో తీవ్రత ఉంటుంది. అది కూడా స్ట్రయికింగ్ గా ఉంటుంది.

తెలంగాణవాద ప్రశ్నలు చరిత్రకారులపై ఎక్కుపెట్టినవి. అందువల్ల అంత తీవ్రత కనిపించదు. ప్రశ్నలే లేనట్టు అనిపిస్తది. అయితే, వర్తమానానికి సంబంధించిన ప్రశ్నల్లో ఆ తీవ్రత ఉన్నది.

తెలంగాణ కవులు, పండితుల జీవితాలను, కావ్యాలను లేదా రచనలను గురించి రాసే పుస్తకాలు సాహిత్యచరిత్ర అవుతాయా?

అవుతయి. ఏ భాషా సాహిత్యచరిత్ర నిర్మాణ క్రమంలోనైనా తొలిదశలో కవుల చరిత్రలే సాహిత్యచరిత్రలు. ముందు ఎంతమంది కవులున్నారో, ఎన్ని రచనలున్నవో బయటికి రావాలి గదా? సాహిత్య పరిణామ చరిత్రనే సాహిత్యచరిత్ర అని మీ ఉద్దేశం కావచ్చు. అది అనంతర దశలో సాధ్యం కావచ్చునేమో. ఎందుకంటె తొలికవుల చరిత్ర (కావలి రామస్వామి, దక్కన్ కవుల చరిత్ర, (1829) వచ్చి దాదాపు 200 సంవత్సరాలయినా ఇప్పటికీ సమగ్ర తెలుగు సాహిత్య చరిత్ర రాలేదు.

'ముంగిలి'ని మీరు కవుల చరిత్ర, పాలకుల యుగవిభజన కలిసిన ధోరణిలో రాశారు. వస్తు, ప్రక్రియ, శిల్ప ధోరణుల రీత్యా తెలంగాణా సాహిత్య చరిత్ర గతిని నిర్వచించి, నిర్మించడం సాధ్యమేనా, మీకు ఆలోచన ఉందా?

మొన్నటిదాకా వచ్చిన చరిత్రలు సాహిత్య చరిత్రలు అన్నీ సాధారణీకరించిన ప్రధాన కథనాలే, మహా కథనాలే. వస్తు ప్రక్రియ, శిల్ప తదితర ప్రాతిపదికన వచ్చిన సాధారణ (%+వఅవతీఞశ్రీఅంవ% చేసిన) పరిణామ చరిత్రలే. వీటివల్ల ప్రాదేశిక నిమ్న శ్రేణుల తదితరాలకు సంబంధించిన ఎన్నో విస్మరణలు జరిగినవి. వాటిలో నిర్దిష్టతకు విభిన్నతలకు స్థానం లభించలేదు. అందుకే వాటిని తిరస్కరించి సబాల్టరన్, విభిన్నతల, నిర్దిష్టతల, అట్టడుగు నుంచి చరిత్ర రచనల (%ఒఆర్‌శీతీఎ టతీశీఎ ఎవశ్రీశీష%) అధ్యయనాలు ముందుకు వచ్చినవి. ముందుగా తెలంగాణ నుంచి వచ్చిన సాహిత్యమంతా వెలుగులోకి రావాలె. అలా జరగాలంటే ఏ ప్రాతిపదికన చేసిన యుగ విభజనను అనుసరించినా ఏదో ఒక విస్మరణ జరుగు తుంది. అంటే ఒక విస్మరణను సవరించబోయి మరొక విస్మరణకు కారకులమౌతం. అలా జరగకూడదనే రాజవంశ యుగాలను (ఇందులో కూడా కొన్ని విస్మరణలున్నవి) తీసుకొని 'ముంగిలి'లో కాలక్రమంగా కవుల చరిత్రను రాసిన. ఏ భాష, ప్రాంత సాహిత్య చరిత్ర నిర్మాణంలోనైనా తొలుత జరగాల్సింది ఇదే. అంతేకాక జిల్లాల వారీగా నిమ్నశ్రేణుల వారీగా ప్రక్రియల వారీగా తెలంగాణ సాహిత్యమంతా వెలుగులోకి రావాలె. అది రికార్డ్ కావాలె. అప్పుడు మాత్రమే తెలంగాణ సాహిత్య చరిత్ర గతిని నిర్వచించి సమగ్ర సాహిత్య చరిత్రను నిర్మించడం సాధ్యం అవుతుంది. అప్పుడైనా ఏదో ఒక అంశం ప్రాతిపదికన 'గతి' (పరిణామ సూత్రం)ని నిర్వచించడం సరి అయింది కాదు.

**ప్రాదేశిక సాహిత్య చరిత్రలో ఇతర స్థానిక భాషల సాహిత్యాలు కూడా భాగమేనా?**

ఒక ప్రాదేశిక విభాగంలో ప్రధాన భాషతో పాటు సంస్కృతం, ఉర్దూ, కోయ, గోండి లాంటి భాషలు, వాటి సాహిత్యం ఉంటయనేది తెలిసిన విషయమే. వీటన్నిటి సాహిత్యచరిత్రనే మీరు 'సమగ్ర సాహిత్యచరిత్ర' గా ఉద్దేశిస్తే, అలాంటి సాహిత్య చరిత్ర అవసరమే.

ఒక ప్రాంతంలో ప్రధాన భాషకు చెందిన సాహిత్యంలో జరిగే పరిణామమే ఆ ప్రాంత ఇతర భాషా సాహిత్యాల్లో జరగొచ్చు. కొన్ని సందర్భాల్లో జరగకపోవచ్చు. వాటి ప్రత్యేకత వాటికి ఉండొచ్చు. అందువల్ల అన్ని భాషా సాహిత్యాల సమగ్ర చరిత్ర అవసరం.

## నకిలీ విద్యార్థుల సంఘాలపై సీఎం చంద్ర బాబుకు ఫిర్యాదు.

## పాత్రికేయుల ముసుగులో పాఠశాలల యాజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేస్తున్న సోకాల్డ్ విలేకరులపై సీఎంకు మరో ఫిర్యాదు.



**అమరావతి . అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లాలో రోజు రోజుకు మితిమీరుతున్న నకిలీ విద్యార్థుల సంఘాలు, పాత్రికేయల ముసుగులో కొన్ని ముఠాలు చేస్తున్న అరాచకాలపై నేరుగా రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడుకు బాధిత సంస్థలు, సంఘాలు సోమవారం ఫిర్యాదు చేసారు. అమరావతిలో సీఎంను కలిసిన నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ( ఏపీయూఎస్ఎంఎంఎ ) జిల్లా అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో యాజమాన్యాలు లిఖిత పూర్వక సాక్షాధారా నివేదికలను సీఎంకు స్వయంగా అందజేశారు. మరో ముఖ్యమైన ఫిర్యాదును అందిస్తూ .. విలేకరుల ముసుగులో 90 శాతం విలేకరులు నంద్యాల జిల్లాను పట్టి పీడిస్తున్నారని, ప్రశ్నిస్తే దాడులు చేసి, గుండాలతో పాఠశాలల ఆస్తులు ధ్వాంసేం చేస్తున్నారని సీఎం ఎదుట తమ ఆవేదన వ్యక్తం చేసారు. వీటికితోడు విద్యార్థి సంఘాలమని కొన్ని ముఠాలు ఏకమై చేస్తున్న వేధింపులకు కొన్ని యాజమాన్యాలు పాఠశాలలను మూసి వేయాలనే నిర్యాణానికి వచ్చారన్నారు. పేద విద్యార్థులకు 25 శాతం ఫీజుల్లో రాయితీ ఇస్తూ భావి భారత పౌరులుగా .. నవ్యంధ్ర నిర్మాణ పౌరులుగా తీర్చి దిద్దే లక్ష్యంతో పనిచేస్తుంటే.. ఈ నకిలీ విద్యార్థి సంఘాలు, విలేకరుల బ్లాక్ మైళ్ళ తాకిడికి గురై పాఠశాలలను నిర్వహించ లేక పోతున్నామని నంద్యాల జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అస్సిసియేషన్ ఫిర్యాదు చేసింది. ఈ అంశంపై స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు విచారణ చేపట్టి కఠినంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అభిమాన నేతకు పేద విద్యార్థిని తీపి జ్ఞాపిక...

ఓ విద్యార్థిని తన అభిమాన నేత చంద్రబాబును నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందించింది. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం.

తన స్వహస్తాలతో గీసిన చంద్రబాబు రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం నాడు ఆ బాలిక సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో ఆయన ఆనందంతో మురిసిపోయారు. '

'సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు లాస్యను అభినందించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## రెచ్చిపోయిన శాండ్ మాఫియా..

ఎన్డీయే ప్రభుత్వం, సీఎం చంద్రబాబు ఆర్డర్‌ను బేఖాతరు చేస్తూ కొంతమంది అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. అవనిగడ్డ నియోజకవర్గం ఆముదార్లంక వద్ద కృష్ణానది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. గ్రామస్థుల సమాచారంతో దాడి చేసిన రెవెన్యూ అధికారులు ఆముదార్లంక రేవు నుంచి ఇసుక తరలిస్తున్న 30 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. అక్రమ తరలింపు దారులంతా గుంటూరు జిల్లాకు చెందిన వ్యక్తులుగా అధికారులు గుర్తించారు. ఈ మేరకు తహసీల్దార్ వనజాక్షి ఆదేశాల మేరకు లోడుతో ఉన్న 20 ట్రాక్టర్లను చల్లపల్లి పోలీస్ స్టేషన్‌కు రెవెన్యూ సిబ్బంది తరలించారు. అయితే అడ్డంగా దొరికిపోయిన కేటుగాళ్లు తాము మంత్రిగారి తాలూకా అంటూ అధికారులను బెదిరించే ప్రయత్నం చేశారు. డ్రైవర్లు సైతం రెవెన్యూ అధికారులతో దురుసుగా ప్రవర్తించారు. వదిలిపెట్టాలంటూ వాగ్వాదానికి దిగారు. మరోపక్క ఇసుక తవ్వకాలు, తరలింపు కారణంగా గ్రామ రహదారి పూర్తిగా కృంగిపోయిందని గ్రామస్థులు వాపోతున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం కంచల, పెండ్యాల ఇసుక ర్యాంపులు, స్టాక్ పాయింట్లను సైతం రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎవరైనా ఇసుక పాలసీకి విరుద్ధంగా అక్రమ రవాణా చేసినా, అక్రమంగా నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా రాత్రిపూట ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

## మోదీ నాలుగవసారి ప్రధాని అవుతారు... బీహార్ సీఎం నితీష్ కుమార్

నరేంద్ర మోదీని నాలుగవసారి ప్రధానమంత్రిని చేసేందుకు బాధ్యతాయుతంగా పనిచేయాలంటూ పార్టీ నేతలకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ పిలుపునిచ్చారు. మోదీ నాలుగవసారి ప్రధాని అవుతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఇటీవల జరిగిన ఎన్డీయే భేటీలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేసినట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ఎన్డీయే భేటీలో నరేంద్ర మోడీపై నితీశ్ కుమార్ ప్రశంసలు జల్లు కురిపించారు. ప్రధానిగా మోదీ అధికారం చేపట్టిన నాటి నుంచి బీహార్‌కు తిరుగులేని మద్దతు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రం పట్ల ప్రత్యేక ప్రేమను చూపుతూ అభివృద్ధికి పాటుపడుతున్నారని నితీశ్ కుమార్ కొనియాడారు. రాష్ట్రానికి చక్కగా సేవ చేస్తున్న బీజేపీతో సుదీర్ఘ కాలం నుంచి పొత్తు ఉందని ఈ సందర్భంగా నితీశ్ కుమార్ పేర్కొన్నారు. బీజేపీ బలమైన భాగస్వామి అని వ్యాఖ్యానించారు. అయితే కొన్ని సంకీర్ణ భాగస్వామ్య పక్షాల ప్రభావంతో కూటమి పలు సవాళ్లను ఎదుర్కొందని ఆయన అంగీకరించారు. ఆర్‌జేడీతో పొత్తు పెట్టుకోవడానికి, తన మునుపటి నిర్ణయాలలో మంత్రి విజేంద్ర యాదవ్‌తో పాటు కొంతమంది వ్యక్తులు కారణమని వ్యాఖ్యానించారు. "ఈ వ్యక్తులే ఆర్‌జేడీతో జతకట్టమని నాకు సలహా ఇచ్చారు" అని పేర్కొన్నారు.

## తమిళ హీరో విజయ్ కి కంగ్రాట్స్ చెప్పిన పవన్ కల్యాణ్

తమిళ స్టార్ హీరో విజయ్ నిన్న రాజకీయ సమరశంఖం పూరించిన సంగతి తెలిసిందే. గత ఫిబ్రవరిలో తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగమ్ (టీవీకే)ను ప్రకటించిన విజయ్... నిన్న విల్లుపురం జిల్లా విక్రవండిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని తన రాజకీయ పంథాను చాటారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పారు. బీజేపీతో సిద్ధాంతపరంగా విభేదిస్తామని, డీఎంకేను రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తామని తమ పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. తమకు మద్దతు ఇచ్చే పార్టీలతో కలిసి నడుస్తామని చెబుతూ, పొత్తులకు తాము వ్యతిరేకం కాదన్న సంకేతాలను పంపించారు. ఈ నేపథ్యంలో, విజయ్ రాజకీయ ప్రస్థానంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. "సాధువులు, సిద్ధులకు నెలవైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన శ్రీ విజయ్ గారికి నా హృదయపూర్వక శుభాభినందనలు" అంటూ విషెస్ తెలియజేశారు.

గతంలో పవన్ కల్యాణ్ సైతం ఇదే రీతిలో సినీ రంగం నుంచి వచ్చి పార్టీ పెట్టి, ప్రస్తుతం ఏపీ కూటమి ప్రభుత్వంలో కీలక వ్యక్తిగా ఎదిగారు. అయితే, తమిళనాడు రాజకీయాలు విలక్షణమైనవి. కమల్ హాసన్ స్థాపించిన ఎంఎన్ఎం పార్టీ ఎన్నోఏళ్లుగా తమిళ రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రభావం చూపలేకపోతోంది

## దీపావళి పండుగ పేరుతో క్రాకర్స్ షాపు యజమానుల ఆర్థిక దోపిడీని అరికట్టండి.

### -ఎఐఎస్ఎఫ్ - ఎఐవైఎఫ్.




**బేతంచెర్ల అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** జననివాసాలు, స్కూల్స్, హాస్పిటల్స్, ప్రధాన రహదారుల దగ్గర క్రాకర్స్ షాపులకు అనుమతి ఇవ్వరాదు అని ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు బేతంచెర్ల మండల అధికారులను సోమవారం కోరారు.నిబంధనలు పాటించని యజమాని లైసెన్స్ ను శాశ్వతంగా రద్దు చేయాలన్నారు.సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు,దీపావళి పండుగను దూరం చేయకుండా, క్రాకర్స్ ధరలను అదుపులో ఉంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నా ఉదయ్ ఆధ్వర్యంలో తహాషిల్దార్ కార్యాలయంలో ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ మారుతి లకు తెలియజేశారు .ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బేతంచర్ల పట్టణంలో దీపావళి పండుగ పేరుతో క్రాకర్స్ షాపు యజమానులు జననివాసాల, స్కూల్ల,హాస్పిటల్స్ మరియు ప్రధాన రహదారుల దగ్గరలో, ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా,కనీస మౌలిక వసతులు,అత్యవసర సేవలు అందుబాటులో లేకుండా, షాపు యజమానులు అందరూ కుమ్మక్కై సిండికేట్ గా ఏర్పడి క్రాకర్స్ ధరలను విపరీతంగా పెంచేసి,తాము నిర్ణయించిందే రేటు, తాము చేసేదే వ్యాపారం, మమ్మల్ని ఎవరూ ప్రశ్నించకూడదు, అనే పద్ధతిలో వ్యాపారం నిర్వహిస్తూ పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు పండుగను దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంవత్సరమైనా అధికారులు ముందస్తుగా స్పందించి,క్రాకర్స్ షాపు యజమానులకు చట్టపరమైన నిబంధనలు అమలు చేసి, ధరల పట్టిక ఏర్పాటు చేసి, ధరల నియంత్రణకు అధికారులు తగు పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు అనిల్ తరుణ్ మహమ్మద్ రోహిత్ బాలాజీ శరత్ వహీద్ జస్వంత్ చరణ్ రాజ్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధులపై ఇంటింటి సర్వే చేయాలి



**కొత్తపల్లి: అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** వ్యాధులపై నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలని వైద్యాధికారి జబ్బీర్ తెలిపారు. సోమవారం మండలంలోని ఎర్రమఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంక్రమిత అసంక్రమిత వ్యాధుల గురించి ఇంటింటి సర్వేపై వైద్య సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజల ఇంటి వద్దకే వెళ్లి ఇంటింటి సర్వే సంక్రమిత అసంక్రమిత వ్యాధులపై వైద్య సిబ్బంది చేయాలన్నారు. ఇంటింటి సర్వేలో క్యాన్సర్ డయాబెటిక్ క్షయ హై పవర్ టెన్షన్ పలు రకాల వ్యాధులపై ఇంటి వద్దనే సర్వే నిర్వహించాలన్నారు. సర్వే ను హైరిస్కు ద్వారా బయోమెట్రిక్ ఓటీపీల ద్వారా చేసి పైకి పంపించాలన్నారు. ఈ సర్వే ద్వారా ఏ ఇంటిలో ఏ వ్యాధులు ఉన్నాయో గుర్తించి వైద్యం అందించేందుకు సులువుగా ఉంటుందన్నారు. ప్రతి వైద్య సిబ్బంది సర్వేను పకడ్బందీగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హకీమ్ రషీద్ స్టాఫ్ నర్స్ వైద్య సిబ్బంది సత్యం రెడ్డి ఆశా వర్కర్లు పలువురు ఉన్నారు.

## వ్యక్తిత్వ వికాస గ్రంధం భగవద్గీత

### అత్యంత భక్తిశ్రద్ధలతో సంపూర్ణ భగవద్గీత పారాయణం
### -గరుడాద్రి వనజ కుమారి తెలుగు పండితులు





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్** భగవద్గీత సమస్త మానవాళిని ఉద్దరించే గ్రంధరాజమని, మానవుడు మాధవుడుగా తనను తాను సముద్దరించుటకు ఉపకరించే గ్రంధమని తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి అన్నారు. విద్యాప్రకాశానందగిరి స్వామి గీతా ప్రచార సంఘం అధ్యక్షులు గీతారత్న పురస్కార గ్రహీత డి.వి.రమణ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, సంకల్బాగ్ లోని గీతాప్రచార ధామం నందు "రమ ఏకాదశి" సందర్భంగా నిర్వహించిన భగవద్గీత సంపూర్ణ పారాయణ యజ్ఞం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు భగవద్గీతపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యవర్గ సభ్యులు సింహాద్రి రమేష్, ఇల్లూరి రమణ, జగన్నాధ గుప్తా మహా బలేశ్, విష్ణు సహస్రనామ సంఘం అధ్యక్షులు పుల్లారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. భక్తులందరికీ ఏకాదశి మహాప్రసాదం అందించారు.

# పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యం..

### కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఉచిత మెగా వైద్య శిబిరం.



**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో.......**పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యమని , ప్రతి ఒక్క పోలీసు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు.

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించారు.

కర్నూలు ఒమ్నీ , ఆర్కా హాస్పిటల్ హాస్పిటల్స్ ల ఆధ్వర్యంలో పోలీసులకు బిపి, షుగర్, ఈ సి జి, 2%౦ జుషెశీ%, పాప్ స్మియర్ పరీక్ష వంటి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.

259 మందికి వివిధ అనారోగ్య సమస్యలతో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారికి డాక్టర్లు తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు.

**ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...**

పోలీసు సిబ్బంది సంక్షేమమే ముఖ్యమన్నారు. ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకుని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



పోలీసు అధికారులు , సిబ్బంది ఆరోగ్యంగా ఉంటే వారు తమ విధులను చక్కగా నిర్వహించవచ్చున్నారు.

ఈకార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ , డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసరావు, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , ఓమ్నీ మరియు ఆర్కా హాస్పిటల్ డాక్టర్లు.... అఖిల్ రాణా, సుధారమణి, ఇందూ ప్రకాష్ రెడ్డి, రితేష్ రెడ్డి, సాయికుమార్ , శిషిరా , సిఐలు, ఆర్ ఐలు , ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం .... జిల్లా ఎస్పీ



### పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో రక్తదానం చేసిన జిల్లా ఎస్పీ .

**కర్నూలు పల్లె వెలుగు న్యూస్ బ్యూరో........**జిల్లా పోలీసు కార్యాలయంలో ఉచిత రక్తదాన శిబిరం.

రక్తదానం మరొకరికి ప్రాణదానమని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసే ప్రాణదాతలు కావాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ పేర్కొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉచిత మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.

జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పోలీసు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో జిల్లా ఎస్పీ రక్తదానం చేశారు.

ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...

విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు.

రక్తదానం చేయడం అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పునర్జన్మ కల్పించడమేనన్నారు.

రోడ్డు ప్రమాదాలు, ప్రసవాలు, ఆపరేషన్ల సమయంలో రక్తం దానం చేయడం చాలా కీలకం అవుతుందన్నారు. అలాంటి ఆపద సమయంలో మానవత్వంతో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడటం అదృష్టంగా భావించాలన్నారు.

రక్తదానం చేయడంపై ప్రజలకు అవగాహన కల్గించాలన్నారు.



అనంతరం రక్తదానం చేసిన పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బంది కి జిల్లా ఎస్పీ ఫ్రూట్ జ్యూస్ మరియు బిస్కెట్లను అందజేశారు.

ఈకార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్ , డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసరావు, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి , కర్నూలు గవర్నమెంట్ హస్పిటల్ బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ , బ్లడ్ బ్యాంక్ కౌన్సిలర్ కిరణ్, సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు కార్యాలయంలో రక్తదాన శిబిరం





**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28. పల్లె వెలుగు న్యూస్** పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో నేడు మెడికల్ క్యాంప్ మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ప్రతీ సంవత్సరం పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలలో అక్టోబర్ 21 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరుపుకుంటున్నామన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పోలీసుల కుటుంబ సభ్యులు సంక్షేమం కోసం మరియు పోలీసు సిబ్బందికి అనారోగ్య సమస్యల నుండి తొలగిపోయి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి నంద్యాల శాంతిరాం హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ అరుణ, డాక్టర్ ఉదయ మోహన్, డాక్టర్ సుధాకర్ రెడ్డి ,డాక్టర్.గౌతమి,డాక్టర్.దాక్షాయణి వారి సహకారంతో వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. సిబ్బందికి మెడికల్ క్యాంప్ లో అందించే ఉచిత వైద్య సౌకర్యాల వివరాలు బిపి, షుగర్, హృదయ సంబంధిత సమస్యలకు, కంటి సంబంధిత సమస్యలకు, ఎముకల సంబంధిత సమస్యలకు, స్త్రీలలో వచ్చే గైనిక్ సమస్యలకు, సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సుమారు154 మంది పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది.రెడ్ క్రాస్ సొసైటీ వారి బృందం దస్తగిరి, ఉస్మాన్ బాష,మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ,టెక్నీషియన్ మల్లికార్జున,దామోదర్, ఇర్ఫాన్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ లలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.రక్తదానం చేయడం అంటే ఒక వ్యక్తికి పునర్జన్మ కల్పించడమేనని ఉదాహరణకు ఎవరైనా ఒక వ్యక్తికి రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కువగా రక్తం పోయి వ్యక్తి చనిపోయే ప్రమాదం ఉందని అటువంటి వారికి రక్తదానం చేయడం అనేది వ్యక్తికి పునర్జన్మ కల్పించడమేనని తెలియజేసిన జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ముందుగా రక్తదానం చేసి అందరికీ మాదిరిగా నిలవడం జరిగింది. అనంతరం ప్రజలు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది నుండి విశేష స్పందన లభించడంతోపాటు నేడు జిల్లా వ్యాప్తంగా సుమారు 167 మంది స్వచ్ఛందంగా పాల్గొని రెడ్ క్రాస్ సొసైటీ,గవర్నమెంట్ హాస్పిటల్ మొదలగు వారికి రక్త దానం చేయడం జరిగింది. ఇలాంటి మంచి కార్యక్రమాలకి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీ యుగంధర్ బాబు సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్లు, ఆర్మ్డు రిజర్వ్ పోలీస్ అధికారులు, రెడ్ క్రాస్ సిబ్బంది మరియు శాంతిరం హాస్పిటల్ వారి వైద్య బృందం పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు స్కూళ్ల ఫీజులలో రాయితీ ఇవ్వాలి



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28. పల్లె వెలుగు న్యూస్** నంద్యాల జిల్లా వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు మరియు కార్పొరేట్ స్కూళ్ల ఫీజులలో 50% రాయితీ ఇవ్వాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోకన్వీనర్ కాకర్ల శివ ఇవ్వాలని అందజేసారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి జాషువా లు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత గడువు లోపల పరిష్కరించండి

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం
### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ .పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 115 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేని వారు ప్రతి సోమవారం మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్, డిఎస్పి కార్యాలయాల్లో జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమంలో ఫిర్యాదు చేయవచ్చని వాటిని కూడా ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నందికొట్కూరు అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ఆయుష్మాన్ వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ డాక్టర్ శబరి ప్రారంభోత్సవం అనంతరం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ ఎస్ బేబీ, కౌన్సిలర్ చాంద్ భాషతో కలిసి సమీపాన ఉన్న ప్రభుత్వ పాఠశాలను సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు అయిన చిన్నారులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది ఎంపీ బైరెడ్డి శబరి కి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చిన్నారులైన విద్యార్థులతో ముచ్చటిస్తూ పాఠశాల నందు భోజన వసతి మరియు సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. చదువు బాగా చదువుకోవాలని చిన్నారులకు ఆమె సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పాఠశాల కాంపౌండ్ నిర్మాణానికి మరియు లోతట్టు పాఠశాల మైదానంను అభివృద్ధి పరచడంపై ఫై కౌన్సిలర్ చాంద్బాషా ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆయన పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాకరవాడ చిన్న వెంకటస్వామి మరియు కౌన్సిలర్స్ లాలూ ప్రసాద్, ఉస్మాన్ బేగ్,వి ఆర్ శ్రీను, డి రమేష్, బంగారు వెంకటేశ్వర్లు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జీవ వైవిధ్యాన్ని పరిరక్షించండి




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్** :నంద్యాల జిల్లాలో జీవ వైవిధ్య పరిరక్షణకు స్థానికంగా ఉన్న జీవ వనరులను గుర్తించి ప్రజలకు ప్రయోజనాలు అందించడమే అధర్ ఎఫెక్టివ్ ఏరియా బేస్డ్ కన్జర్వేషన్ మెజర్స్ ప్రధాన ఉద్దేశం అని యుఎన్డిపి ప్రతినిధి రుషి పంత్ వెల్లడించారు.సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో యూఎన్డిపి బృందం వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, పరిశ్రమలు, డిఆర్డిఏ, ఇరిగేషన్ శాఖలతో శాఖ అధికారులతో ప్రిలిమినరీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యుఎన్డిపి ప్రతినిధి రుషి పంత్ మాట్లాడుతూ జిల్లాలోని అటవీ ప్రాంతాలు, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు ఇతర ప్రభావంతమైన ప్రాంత జీవ వైవిధ్య పరిరక్షణకు స్థానికంగా ఉన్న జీవ వనరులను గుర్తించాలని సంబంధిత అధికారులను సూచించారు. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల ప్రభావిత ప్రాంతాలలో స్థానికంగా ఉన్న వనరులను గుర్తించి ప్రజలకు స్థిరమైన అభివృద్ధి ప్రయోజనాలను అందించడమే %బాజుజవీం% ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందుకోసం సంబంధిత అధికారులు, జిల్లా యంత్రాంగం సహకారం అందించాలని కోరారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ యుఎన్డిపి బృంద సభ్యులకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, పరిశ్రమలు, నల్లమల అటవీ ప్రాంతాల్లో ప్రభావవంత వెలుపల పరిధిలో ఉన్న జీవ వనరులను గుర్తించి ప్రజలకు ఏ విధంగా ప్రయోజనాలు చేకూర్చగలమో అన్వేషించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## అక్రమ మద్యం ప్యాకెట్ లు అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

### -ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్** నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా కర్ణాటకకు చెందిన మద్యం శ్రీనాథ్ గౌడ్ అనే వ్యక్తి అమ్ముతుండగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి తమ సిబ్బంది సహాయంతో అరెస్టు చేసి అతని వద్ద నుండి కర్ణాటకకు చెందిన 31 టెట్రా మద్యం ప్యాకెట్స్ లను మరియు ఒక స్పెండర్ ఫ్లస్ మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తాం.

### ఆయుష్మాన్ వైద్య నిలయాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎంపీ, ఎమ్మెల్యే. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య.



**నందికొట్కూరు అక్టోబర్28 పల్లె వెలుగు న్యూస్** ప్రజలకు వైద్య సేవలతో పాటుగా విద్యార్థిని విద్యార్థులకు విద్యను అందించేందుకు తమకూటమి ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి , ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. సోమవారం నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో 24 వ వార్డు నందు కోటి 10 లక్షలతో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ వైద్య నిలయం ( అర్బన్ హెల్త్ సెంటర్ )ను మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ,చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, వైద్యాధికారి

డాక్టర్ సాజిద ఫిర్దౌస్ మరియు వార్డ్ కౌన్సిలర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి , నియోజవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ మరియు వైద్య అధికారులు డాక్టర్ సాజిద ఫిర్దౌస్ పుష్పగుచ్చాలు అందజేస్తూ సాదరంగా ఆహ్వాన పలికారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ వైద్య నిలయ శిలాఫలకాని సర్వమత ప్రార్థనల అనంతరం ఎంపీ బైరెడ్డి శబరి సమక్షంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రారంభించారు. అనంతరం నూతన వైద్య ప్రాంగణానాని ఎమ్మెల్యే గిత్త సూర్యతో కలిసి ఎంపీ బైరెడ్డి శబరి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీ నూతన ఆయుష్మాన్ వైద్య నిలయంలోనే గదులను పరిశీలించారు. ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అర్బన్ ఆయుష్మాన్ వైద్య నిలయాన్ని



నిర్మించినట్లు వారు తెలియజేశారు. వైద్యశాల నందు అందించే ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.కార్యక్రమానికి డి.ఎస్.పి రామాంజి నాయక్ రూరల్ సిఐ సుబ్రహ్మణ్యం అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్సైలు తిరుపాల్, శరత్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్, సురేష్ లు తమ సిబ్బందితో ఎలాంటి అవంతరాలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ జాకీర్ హుస్సేన్, చిన్న రాజు, భాస్కర్ రెడ్డి,లాలు ప్రసాద్, అబ్దుల్ రావుఫ్, టిడిపి నాయకులు లాయర్ జాకీర్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ ఈఎం సురేంద్ర , ఉస్మాన్ బేగ్, పలుచా ని మహేశ్వర్ రెడ్డి, మూర్తుజావాలి, నిమ్మకాయల మోహన్, కళాకర్, ఎస్ ఎండి జమీల్, సౌదీ చాంద్ భాష, మహిళా నాయకూరలు డాక్టర్ వనజ,డాక్టర్ మీనాక్షి,తెలుగు యువత నాయకులు ప్రభు కుమార్, కాటేపోగు సన్నీ, ప్రవీణ్ రగడ, చిన్న వంశీ టిడిపి కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆస్తులపై శ్వేత పత్రంవిడుదల చేయాలి

### -మున్సిపల్ ఆస్తులు ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలి

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్** ):నంద్యాల పట్టణంలో మున్సిపల్ స్థలాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఆక్రమణలకు కబ్జాలకు గురైన మున్సిపల్ స్థలాలు వాటిని పరిశీలించి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించిన వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని కోరుతూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజకుమార్ గణియా కి పట్టణంలో ఆక్రమణలకు కబ్జాలకు గురైన మున్సిపల్ స్థలాలను గుర్తించి వాటి వివరాలు తో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతలయ్య ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు గోకారి. భాషా తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప నాయకులు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో 115 సంవత్సరాల చరిత్ర కలిగిన మున్సిపాలిటీకి కోట్లాది రూపాయలు విలువైన మున్సిపల్ స్థలాలు ఉన్నవి. ఆ స్థలాలను ఎవరు అధికారం ఉంటే ఆ అధికారంలో ఉన్న నాయకుడు కబ్జాలు చేసుకుని తప్పుడు సర్వే నెంబర్లతో తమ పేరు మీద రిజిస్టర్లు చేసుకుని అమ్ముకుంటూ ఆ భూములలో అక్రమ కట్టడాలు నిర్మించుకునిబాడుగలకు ఇచ్చుకుంటున్నారు. కావున ఇలాంటి భూములను పరిశీలించి స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని. మున్సిపల్ ఆస్తులు కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని. మున్సిపల్ స్టలాలపై శ్వేత పత్రం విడుదల చే చేయాలని పై నాయకులు డిమాండ్ చేశారు.


**ఆక్రమణలకు కబ్జాలకు గురైన మున్సిపల్ స్థలాల వివరాలు.**

1) పట్టణంలో ప్రతాప్ టాకీస్ వద్ద కోట్లాది రూపాయలు విలువచేసే మున్సిపల్ ఆస్తులు శివశంకర్ యాదవ్ అనే టిడిపి నాయకుడు తప్పుడు సర్వే నెంబర్లతో తన తల్లి పేరు మీద రిజిస్టర్ చేయించుకుని అక్రమంగా షాపులు నిర్మించి బాడుగలకు ఇవ్వడం జరిగింది. 2) సంజీవ్ నగర్ లో రామకృష్ణ విద్యాలయాల వెనుక రైతు బజార్ వద్ద ఉన్న స్కూలు పిల్లలు ఆడుకునేందుకు ఉన్న పార్క్ స్థలము ఆక్రములకు గురైంది. 3) రామకృష్ణ పీజీ కాలేజీ వద్ద మున్సిపల్ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేసుకున్నారు. ఆ భూమి. వివాదంలో ఉన్నది. 4) మూలసాగరం రైల్వే వద్ద ఆర్ అండ్ బి గెస్ట్ వద్ద ఉన్న పార్కు కూడా కబ్జా గురైనది. 5) పట్టణంలోని సుంకులమ్మపేటలో శివ అనే బంగారు వ్యాపారి పాలకొమ్ము చెట్టును ఆక్రమించుకొనిఅక్రమ కట్టడాలు నిర్మించుకున్నాడు. 6) స్టేట్ బ్యాంక్ కాలనీలో సర్వే నెంబరు మున్సిపల్ భూమి ఆక్రమణ గురి అయింది. 7) ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న పశువుల ఆసుపత్రి గత అధికారంలో ఉన్న నాయకులు 99 సంవత్సరాలు లీజ్ కు తీసుకోవాలని ప్రయత్నాలు జరిగితే వాటిని అడ్డుకోవడం జరిగింది. 8)



నంద్యాలలో ఉన్న గోశాల మున్సిపల్ స్థలము ప్రస్తుతము ప్రముఖ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి పేరు మీద రిజిస్టర్ చేయబడినది.

9) ఆత్మకూరు బస్టాండ్ లో ఉన్న ఎన్టీఆర్ షాదిఖాన పక్కన మున్సిపల్ స్థలాము ఆక్రమణకు గురైనది. 10) మున్సిపల్ ఆస్తులను కబ్జా చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి. మున్సిపల్ ఆస్తులపై శ్వేత పత్రంవిడుదల చేయాలి.




## బ్రాహ్మణ కొట్కూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీఎస్పీ






**నందికొట్కూరు, అక్టోబర్ 28, పల్లె వెలుగు న్యూస్** గ్రామాల్లో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తూ విఘాతం కలిగించే వారి పట్ల ప్రత్యేక నిఘా ఉంచి , చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి ని

ఉపేక్షించొద్దని ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్ ఎస్ ఐ తిరుపాలును ఆదేశించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు పోలీస్ స్టేషన్ ను ఆత్మకూరు డీఎస్పీ రామాంజీ నాయక్ వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్నందు నమోదు కబడిన నేరాల వివరాలను తెలుసుకొని, వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పనిసరి అని, రౌడీ షీటర్లపై నిత్యం నిఘా ఉంచాలని క్రైం రేటు తగ్గించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు.. బెల్ట్ షాపులు, నాటుసారా, మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యక్రాలపాలపై ఉక్కుపాదం మోపుతూ వాటి నివారణకు ఎస్సై బాధ్యతల పనితీరును మెచ్చుకొని డిఎస్పి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎస్ ఐ తిరుపాలును అభినందించారు. డీఎస్పీతో నందికొట్కూరు రూరల్ సీఐ టి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## అర్హత ఉన్నా పింఛన్ ఎందుకివ్వరు సారు

**కొత్తపల్లి:కొత్తపల్లి అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** పింఛన్ పొందేందుకు అర్హత ఉన్నా నాకు పింఛన్ ఎందుకివ్వరు సారు అని గిరిజన మహిళ బయమ్మ ప్రశ్నించారు. సోమవారం ఆమె భ్రమరాంబ గూడెంలో విలేకర్లతో మాట్లాడారు. నాకు రెండుకాళ్లు లేవు పూర్తిగా అంగవైకల్యం కలిగి ప్రభుత్వం నుంచి పింఛన్ కోసం ఎదురుచూస్తున్న ఇప్పటివరక పింఛన్ ఇవ్వలేదని వాపోయారు. పనిచేసుకొనే శక్తిలేదు, నా భర్తకు కూడా పక్షవాతంతో భాదపడుతున్నాడు. పనిచేసుకొలేకపోతున్నాము. తినేందుకు తిండిలేక ఒక్కోసారి పస్తులు పడుకుంటున్నాము. నాభర్త ఊర్లో అడుక్కొచ్చి నాకు తిండి పెడుతున్నాడు. కొంతమంది మనసుకరిగి సహాయం అందిస్తున్నారు. దీంతో జీవనాన్ని అలాగే నెట్టుకోస్తున్నాము. అయిన ఏ అధికారికి నాకు



పింఛన్ ఇప్పించేందుకు మనసు రాలేదా అని ప్రశ్నించారు. అన్ని ఉన్నవారికి, పనిచేసుకొని జీవనం సాగించే వారికూడ నెలనెల పింఛన్ ఇస్తున్నారు కాని పూర్తిగా అంగవైకల్యం కలిగిన తనకు ఏళ్లు గడుస్తున్న పింఛన్మాత్రం ఇచ్చే నాధుడే కరువయ్యారని ఆమె కన్నీటి పర్యాంతం అయ్యారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని, ఎప్పుడు ఏదో ఒక ఆపన్న హస్తకోసం వేచిచూడాల్సి వస్తుందని తన భాధను వెల్లబుచ్చారు.

## రోడ్లను పరిశీలించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 .పల్లె వెలుగు న్యూస్**

నంద్యాల పట్టణ లో భాగంగా రోడ్లను అనుసంధానం చేస్తూ రోడ్లను వేసి అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నంద్యాలలోనే వివిధ ప్రాంతాలలో ఉన్న రోడ్లను పరిశీలించడం జరిగింది .. అనంతరం అక్కడ ఉన్న ప్రజలను అడిగి రోడ్ల సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది అలాగే రోడ్ల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి ఫరూక్ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , షబ్బీర్ , బుజ్జి (రాజేష్) మరియు అధికారులు పాల్గొన్నారు.



# నాటు సారా నియంత్రణకు ఎక్సైజ్ అధికారులు కృషి

**-7 బట్టీలు 9000 లీటర్లు ఊట ధ్వంసం**
**-నాటు సారా సేవించడంతో కలుగు అనారోగ్యాల గురించి అవగాహన కనిపిస్తున్న ఎక్సైజ్ అధికారులు**

బనగానపల్లె ఎక్సైజ్ పరిధిలో నాటు సారా నియంత్రించేందుకు ఎక్సైజ్ అధికారు లు ఎంతగానో కృషి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం నాడు బనగానపల్లె ఎక్సైజ్ పరిధిలోని కొండనాయన పల్లె, పిక్కలపల్లి గ్రామాల పరిధిలో ఉన్న అడవిలో నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఏడు బట్టీలను ధ్వంసం చేసి, 90 వేల లీటర్ల ఊట నేలపాలు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ వర్ణనాదేవి, నంద్యాల డి టి ఎఫ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ దాస్ లు తెలిపారు. నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్, రమణ సూచనల మేరకు బనగానపల్లె ఎక్సేంజ్ సిఐ వర్ణాదేవి, ఎస్సై కమలాకర్, కోయిలకుంట్ల ఎక్సైజ్ సిబ్బంది తదితరులు కలిసి దాడులు చేయడం జరిగిందన్నారు.

**-నాటు సారా సేవించడం వల్ల కలుగు అనారోగ్యాల పై అవగాహన:-**

నాటు సారా సేవించడం వల్ల కలుగు అనారోగ్యాల పైన



నిత్యం ఎక్సైజ్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ఎక్కడ కూడా నాటుసారా తయారు చేస్తున్న విక్రయిస్తున్న తమకు తెలపాలని ఎక్సైజ్ సిబ్బంది చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ స్కాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ముగిసిన టెంకాయ విక్రయాల వేలం పాటలు..



బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో టెంకాయలు విక్రయించుకునే హక్కులకు సంభందించిన వేలంపాటలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. గత మూడు నెలలుగా వివిధ కారణాలతో వాయిదా పడుతూ వచ్చిన ఈ వేలం పాటలు ఉదయం ఆలయ ఈవో బి. చంద్రుడు, ప్రత్యేక అధికారి హరిశ్చంద్రా రెడ్డిల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వేలం పాటల్లో టెంకాయలు విక్రయించుకునే హక్కులతో పాటు తలనీలాలు పోగు చేసుకునే హక్కు, కొబ్బరిచిప్పలు పొగుచేసుకునే హక్కులకు సంబంధించి వేలంపాటలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో టెంకాయలు విక్రయించుకునే హక్కును యాగంటిపల్లెకు చెందిన రామనాథ్ రెడ్డి రూ. 13 లక్షలకు దక్కించుకున్నారు అదేవిధంగా కొబ్బరి చిప్పలు పొగుచేసుకునే హక్కును పాతపాడు కు చెందిన సుబ్బరాయుడు అనే వ్యక్తి రూ. 1,50 లక్ష లకు వేలంపాటలో దక్కించుకున్నారు. కాగా తలనీలాలు వేలంపాటలకు ఎవరూ ముందుకు రాకపోవడంతో నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో బండిమౌళీశ్వర రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహేష్ శర్మ, దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ , రమేష్, ఆర్కియాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకతాయికి 30 రోజుల జైలు శిక్ష




**మహానంది అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** మహానంది మండలం ఎం.సీ ఫారం గ్రామానికి చెందిన ఈ. శ్యామ్ అనే వ్యక్తికి 30 రోజుల జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మద్యం సేవించి దారిన పోయే మహిళలను, ఎంసీ

ఫారంలోని వ్యవసాయ కళాశాల హాస్టల్ దగ్గరికి వెళ్లి విద్యార్థులను ఇబ్బంది పెట్టడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉండడంతో కేసు నమోదు చేశామన్నారు. నిందితుని కోర్ట్ లో హాజరు పరచగా నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 30 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు.

## ఒత్తిడిని జయించేలా విద్యార్థులకు అవగాహన సదస్సు

**మహానంది అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్**

మహానంది సమీపంలోని ఎం.సీ ఫారం వద్ద ఉన్న వ్యవసాయ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు ఒత్తిడిని జయించేలా సైకాలజిస్ట్ డాక్టర్ ఆర్. కిషోర్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అధిక ఒత్తిడి వల్ల మానసిక అక్షోభను అనుభవిస్తూ ఉంటారని దానిని చేయించడానికి యోగ మరియు ఏకాగ్రత పాటించాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను వ్యవసాయ కళాశాల డీన్ జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫరీదా, డాక్టర్ గురివిరెడ్డి, డాక్టర్ త్రివిక్రమి రెడ్డి ఆర్ట్ ఫుల్ ఫౌండేషన్ సభ్యులు లక్ష్మీనారాయణ రెడ్డి ,రఘునాథరెడ్డి ఇతర ప్రొఫెసర్లు పాల్గొన్నారు.




# రక్తదానం ప్రాణదానం తో సమానం

## డి ఎస్ పి రవి కుమార్ దానాలలో కెల్లా రక్తదానం గొప్పది డీఎస్పీ రవికుమార్



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28, పల్లె వెలుగు న్యూస్**

రక్తదానం ప్రాణధానం తో సమానమని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని ఆళ్లగడ్డ డి ఎస్ పి రవికుమార్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక శ్రీరామ ఫంకషన్ హాల్ లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ఆళ్లగడ్డ డి.ఎస్.పి రవికుమార్ ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిబిరన్ని ప్రారంభించి, స్వయంగా రక్తదానం చేశారు. పలువురు సి.ఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో శాంతి భద్రతల సంరక్షణలో ఎందరో పోలీసులు ప్రాణత్యాగం చేశారని అన్నారు. వారి ప్రాణత్యాగాల జ్ఞాపకమే పోలీస్ అమరవిరుల దినోత్సవం అన్నారు. రక్త దానం వలన ఆపదలో ఉన్న ప్రాణాన్ని కాపాడిన వారిమి అవుతామని, పోలీస్ అమరవీరుల సంస్మరణ సందర్భంగా రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యం లో ముఖ్య అతిధులను ఘనముగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ పట్టణ సిఐ చిరంజీవి, కోయిలకుంట్ల సీఐ హనుమంత నాయక్, సిరివెళ్ల సిఐ వంశీధర్, ఎస్.ఐ.లు షేక్ నగీనా, జయప్ప , రమేష్ రెడ్డి, రమణయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు ,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వెస్లీ ,పోలీస్ సిబ్బంది, ప్రజా సంఘాల నాయకులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలలో దొంగతనం చేసే ముఠా అరెస్ట్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్**

పంచాలోహ విగ్రహాలు అయిన శ్రీ విఘ్నేశ్వర విగ్రహం మరియు శ్రీ సుబ్రమణ్యేశ్వర విగ్రహం, దేవతవిగ్రహాలకు అలంకరించే వెండి, బంగారు వస్తువులు మరియు నగదు స్వాదీనం వాటి మొత్తం విలువ సుమారు 5,00,000/- రూపాయలు

ముద్దాయిలు

1. కొండపల్లి కమల నాథ్, వయస్సు 21 సంవత్సరాలు, ముధుసూదనయ్య, కులం-బుడగ జంగల, స్వగ్రామం: వైస్ నగర్, నంద్యాల టౌన్
2. ఛాబొలి మంజుల, వయస్సు 35 సంవత్సరాలు, ఛాబొలి శేఖర్, కులం-మాదిగ, వైస్ నగర్, నంద్యాల టౌన్.
3. ఇంకొక ముద్దాయి పరారీలో వున్నాడు.
4. బాల నేరస్తుడు

నేరాలు చేసిన స్తలాలు

1. అవుకు మండలం, కునుకుంట్ల గ్రామ పొలిమేరలో వున్న పెద్దమ్మ గుడి వద్ద మరియు పూజారి ఇంట్లో
2. బేతంచెర్ల టౌన్ ఊరి బయట గల అయ్యప్ప స్వామి గుడి వద్ద
3. పాములపాడు మండలం, కృష్ణారావుపేట గ్రామంలో వున్న శివాలయం వద్ద, పాములపాడు

నంద్యాల జిల్లా ఎస్పి అదిరాజ్ రాణా మరియు డోన్ డిఎస్పీ శ్రీనివాస్ ఉత్తర్వుల మేరకు మరియు బనగానపల్లె సిఐ %ఎ%మంజునాథ్ రెడ్డి గారి ఆద్వర్యంలో అవుకు రాజా రెడ్డి , మరియు వారి సిబ్బంది అందరమూ కలిసి రాబడిన సమాచారం మేరకు అవుకు స్టేషన్ నుండి బయలుదేరి కొలిమిగుండ్ల మండలం, బెలూం గుహల దగ్గర కొండపల్లి కమల నాథ్, మైనర్ బాలుడును ఈ రోజుఅనగా 28.10.2024 వ తేదీ ఉదయం 10.15 అరెస్ట్ చేసి వారి విచారించగా దొంగతనం పై తెలిపిన స్టాలలో నేరం చేసినాము. నంద్యాల లో వున్న ఛాబొలి మంజుల ను అరెస్ట్ చేసి, వారి ముగ్గురు వద్ద నుండి

మొత్తం 30 తులాల వెండి, 0.7 తులాలు బంగారు మరియు డబ్బులు 85,000/, 11 %ఖ+% సుబ్రమణ్యేశ్వర పంచాలోహ విగ్రహం, 26.405 %ఖ+% విఘ్నేశ్వర పంచాలోహ విగ్రహం మొత్తం విలువ సుమారు 5,00,000/- మరియు రెండు పల్సర్ మోటార్ సైకిల్ ను వాటిని వారి వద్ద నుండి సీజ్ చేసి స్వాదీనం చేసుకున్నాము.

## మహానంది క్షేత్రంలో వైభవంగా పల్లకి సేవ

**మహానంది అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్**

మహానంది క్షేత్రంలో సోమవారం సందర్భంగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ముందుగా ఆలయ వేదపండితులు, అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజలు అనంతరం ఆలయ



ప్రాకారంలో మేళతాళాల నడుమ వైభవంగా పల్లకిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పబ్లిక్ గ్రీవెన్స్ లో అందిన దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేస్తాం

**తాసిల్దార్ జ్యోతి రత్న కుమారి**



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్**

ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. పబ్లిక్ గ్రీవెన్స్ లోఅందిన దరఖాస్తులను పరిశీలించి న్యాయం చేస్తామని తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి తెలిపారు. నంద్యాల కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ బీమా ఏజెంట్ల నిరసన ప్రదర్శన

**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్**

ఆళ్లగడ్డ పట్టణంలోని జీవిత బీమా సంస్థ కార్యాలయంలో సోమవారం బీమా ఏజెంట్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఎల్ఐసి ఏజెంట్ల నిరసనలో భాగంగా ఆళ్లగడ్డలో కూడా ఏజెంట్లు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఏజెంట్ల సంఘం నాయకులు మాట్లాడుతూ యాజమాన్యం పాత పాలసీలు , కమిషన్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఏజెంట్లు పాల్గొన్నారు.



# కార్యకర్తల సంక్షేమమే టీడీపీ ధ్యేయం





**పాములపాడు అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్**

పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో పన్నెగట్ల హుస్సేన్ భాష ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గ్రామంలో నిర్వహించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చేది టీడీపీ మాత్రమే అని తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద రెడ్డి, ఎమ్మెల్యే జయసూర్య ఆదేశాల మేరకు రుద్రవరం గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ సభ్యత్వ నమోదు ఎప్పటిలా కాకుండా వినూత్నంగా వాట్సప్ టెక్నాలజీ ద్వారా అనుసంధానం చేస్తూ ఎవరికివారే టీడీపీ సభ్యత్వం పొందేలా అధినాయకత్వం ఏర్పాటు చేశారన్నారు. లక్ష కట్టిన వారికి శాశ్వత సభ్యత్వం అందించనున్నారు. రూ.వంద చెల్లించి సభ్యత్వం తీసుకొన్న వారికి గతంలో రూ. 2 లక్షలుగా ఉన్న ప్రమాద బీమాను రూ. 5 లక్షలకు పెంచారు. సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.పది వేలు అందించనున్నారు. కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో గ్రామంలో సభ్యత్వం నమోదు చేసుకోవడం జరిగింది. నూతన సాంకేతిక పద్ధతి ద్వారా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు అధిష్టానం శ్రీకారం చుడ్తోందని అన్నారు. గతంతో పోలిస్తే ఇటీవల ఎన్నికల్లో అద్భుత విజయంతో పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. అంచనాలకు మించి సభ్యత్వ నమోదు విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కూటం ప్రభుత్వం హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తున్నందుకు ప్రజల్లో కూడా మంచి స్పందన ఉందన్నారు. అలాగే కొత్తగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న విధానం గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి సభ్యులుగా చేర్పించాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మాండ్ర శివానందరెడ్డి పిలుపుమేరకు గ్రామ కార్యకర్తలు ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. ఎస్ ఏమ్ డి మొల్ల బషీరహమ్మద్ ఖాసీంవలి, సద్దాం హుస్సేన్, ఖాజా హుస్సేన్, విజేయుడు, మురళీమోహన్, ఇమ్రాన్, ఫారూఖ్,చాకలి మద్దిలేటి, లింగమూర్తి, అమనుల్ల,, గోపాల్, ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత-ఎస్ఐ



**పాములపాడు అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్**

అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్ చేసి అతని దగ్గర నుండి మధ్యాహ్నం స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్సై సురేష్ బాబు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసినియ సమాచారం మేరకు పాములపాడు మండలంలోని, క్రిష్ణానగర్ కొట్టాల గ్రామం నుండి మిట్టకందాల గ్రామంలోకి పోవు రస్తాలో ఆంజనేయ స్వామీ గుడి దగ్గరలో ఎస్సై- కే.సురేష్ బాబు, తన సిబ్బందితో కలిసి కె.సోమ నాయక్ అను వ్యక్తి మద్యం అమ్మటానికి 15 క్వార్టర్ బాటిల్స్ ను తీసుకెళ్తుండగా, అతనిని పట్టుకొని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 180 ఎమ్మెల్ వి, 15 క్లాసిక్ బ్లూ విస్కీ బాటిల్స్ ను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ఎస్ఐ- కే.సురేష్ బాబు మాట్లాడుతూ అక్రమ సారా, అక్రమ మద్యం అమ్మకాలకు స్వస్తి పలికి, ప్రతి ఒక్కరూ మంచి పనులు చేసుకొని బ్రతకాలని కోరారు. అక్రమ వ్యాపార మార్గాలు ఏనాటికైనా బయటపడి, శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. కనుక ప్రతి ఒక్కరూ అక్రమ సంపాదనలకు స్వస్తి పలికి, కష్టపడి వివిధ పనులు చేసుకొని మంచి పౌరులుగా జీవించాలన్నారు.

ఈ సర్చింగ్ కార్యక్రమంలో పాములపాడు పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ- యేసయ్య, రైటర్ రామేశ్వరరావు, తదితర పోలీస్ కానిస్టేబులు పాల్గొనడం జరిగింది.

## అక్రమంగా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు-ఎస్సై.




**పాములపాడు అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్** మండలంలో ఎవరైనా అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు అని ఎస్సై సురేష్ బాబు అన్నారు. మండలంలో రెండు షాపులకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగిందని, అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం, ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని ఎసై సురేష్ బాబు అన్నారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ టపాసుల విక్రయాలు జరిగే ప్రాంతాలలో పలు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని, ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి కలిగి ఉన్నా, తయారుచేసినా లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా , విక్రయాలు జరిపినా అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించే విధంగా చూసుకోవాలన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 100 లేదా డయల్ లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని, సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## శ్రీశైల దేవస్థానం లో సాంస్కృతిక కార్యక్రమాలు



శ్రీశైలం. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్ :శ్రీశైలదేవస్థానము లో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా సోమవారం పరమేశ్వర విభూతి శివానుభూతి అనే అంశంపై ప్రసంగ కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సోమవారం సాయంకాలం నుండి ఈ ప్రసంగ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఈ కార్యక్రమములో రాయప్రోలు జగదీశ్ చంద్రశర్మ, తెనాలి వారు పరమేశ్వర విభూతి – శివానుభూతి వివరించడం జరుగుతోంది.అనంతరం ఎం. కృష్ణకిశోర్, బాపట్ల వారు క్షేత్ర మహిమాన్విత వైభవాన్ని వివరించడం జరుగుతోంది.కాగా నిత్య కళారాధనలో భాగంగా ప్రవచనం, హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

## శ్రీశైలంలో వెండి రథోత్సవం



శ్రీశైలం . అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్ క్షేత్రంలో సోమవారాన్ని పురస్క రించుకొని లోక కళ్యాణార్థం మల్లికార్జున స్వామి. భ్రమ అమ్మవార్లకు సాయంత్రం వెండి రథోత్సవం, సహస్ర దీపాలంకరణ దేవస్థానం సేవను ఘనంగా నిర్వహించింది. ముందుగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంక రించి వేదికపై ఆశీనులు జేసి, అర్చకులు వేద మంత్రోచ్చర ణలతో పూజలు జరిపారు. అనంతరం సహస్ర దీపాలం కరణ సేవ నిర్వహించారు. తరువాత స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను వెండి రథంపై ఆశీనులనుజేసి ప్రత్యేక పూజలు, మంగళ హార తులు ఇచ్చి ఆలయ ప్రాంగ ణంలో రథోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ఇన్చార్జి కార్యనిర్వహణాధికారి చంద్రశేఖరరెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితం

### - జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్



నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన ఆదేశాల మేరకు అర్హులైన పేద కుటుంబాలకు సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా అందజేయునట్లు నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, సంయుక్త కలెక్టర్, నంద్యాల జిల్లా వారు తెలియజేసినారు. ఈ పథకం క్రింద అర్హత పొందాలంటే 1. గ్యాస్ కనెక్షన్ వినియోగములో ఉండవలెను, 2. ఆధార్ నెంబర్ కలిగి ఉండవలెను, 3, బియ్యము కార్డ్ కలిగి ఉండవలెను మరియు 4. వినియోగములో వున్న గ్యాస్ కనెక్షన్, బియ్యం కార్డు మరియు ఆదార్ కార్డ్ అనుసంధానమైన డేటా మిగతా డిపార్ట్మెంట్ డేటాటిస్ నందు సరిచూసుకొని అర్హులైన లబ్దిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేయబడును. తేది: 29.10.2024 నుండి గ్యాస్ కొరకు బుకింగ్ చేసుకొనవచ్చును. గ్యాస్ బుకింగ్ చేసిన లబ్దిదారులు ముందుగా సొమ్ము చెల్లించి గ్యాస్ సిలిండర్ పొందవచ్చును, సిలిండర్ డెలీవరి అయిన తర్వాత 24 గంటల నుండి 48 గంటల లోపు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ కాబడునని తెలియజేయడమైనది.

తేది: 31.10.2024 నుండి వినియోగారులకు డెలివరీ కాబడు సిలిండర్ల వినియోగదారుల ఖాతాలకు చెల్లించిన సొమ్ము జమ కాబడుతుంది. ఈ పథకము 31.10.2024 నుండి మార్చ్, 2025 వరకు సంబందిత గ్యాస్ ఏజెన్సీల వద్ద మొదటి సిలిండర్ కోసం బుక్ చేసుకోనవచ్చునని తెలిపియున్నారు. ఉచితంగా ఇవ్వబడు మూడు సిలిండర్ లను 4 మాసములకు ఒకసారి అనగా ఏప్రిల్, 2025 నుండి జూలై, 2025 లోపు 1 సిలెండర్, ఆగస్ట్, 2025 నుండి నవంబర్, 2025 లోపు 1 సిలెండర్ మరియు డిసెంబెర్, 2025 నుండి మార్చ్, 2025 లోపు 1 సిలెండర్ మొత్తము ఒక ఆర్ధిక సంవత్సరమునకు 3 సిలెండర్ లు ఇవ్వబడునని తెలిపియున్నారు.

సిలిండర్ బుకింగ్ కోసం గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులు గుమికూడాల్సిన అవసరం లేదని, వినియోగదారులకు ఆన్ లైన్ విధానములో అనగా రిజిస్టర్ మొబైల్ నెంబర్ ద్వారా ఐవిఆర్ఎస్ విధానములో (లేదా) సంబందిత ఆయిల్ కంపెనీ ఏపీపీ ద్వారా సిలిండర్ లను బుక్ చేసుకోనవచ్చునని తెలిపియున్నారు.వినియోగదారులు ఎలాంటి అవకతవకలకు గాని సిలెండర్ లను బ్లాకు మార్కెట్ లో విక్రయించడము చేయకుండా ప్రభుత్వము మంచి ఉద్దేశ్యముతో ప్రారంబించే ఈ పథకాన్ని సద్వినియోగపరుచుకొనవలెనని తెలిపియున్నారు.





## నాయకులు చెప్పిన అంశాలను సీఎం దృష్టికి మంత్రి నాదెండ్ల దృష్టి తీసుకెళ్తా మంత్రి సవిత

అనంతపురం చీఫ్ బ్యూరో అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్ ముఖ్యమంత్రి ప్రభుత్వం మారినా ఎన్డీఏ సానుభూతిపరులకు పథకాలు అందకుండా పోతున్నాయని శ్రీ సత్యసాయి జిల్లాలోని 3 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు రాష్ట్ర మంత్రి సవిత వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అంశంపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు లిరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పెనుకొండలోని క్యాంపు కార్యాలయం నందు కలిశారు. గత వైసీపీ ప్రభుత్వంలో కక్ష సాధింపులతో ఎన్డీఏ సానుభూతిపరులకు సంబంధించిన రేషన్ కార్డులు ఇష్టానుసారం తొలగించారని. దాని వలన నేటికీ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయన్నారు. ధర్మవరం, రాప్తాడు, పెనుకొండ నియోజకవర్గాలకు చెందిన అన్ని మండలాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు పరిటాల శ్రీరామ్ తో సమావేశమై రేషన్ కార్డుల తొలగింపు అంశంపై చర్చించారు. ఈసందర్భంగా పార్టీ సానుభూతిపరులకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. సూపర్ సిక్స్ పథకం అమల్లో భాగంగా పింఛన్ల పెంపు, ఈ దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు పై ప్రజల్లో ముఖ్యంగా మహిళల్లో హర్షం వ్యక్తమవుతోందని.. కానీ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు, కార్యకర్తలు కొంతమందికి ఈపథకం విషయంలో అన్యాయంజరుగుతోందన్నారు. గత ఐదేళ్లలో ఎంతో మంది టీడీపీ సానుభూతిపరులు, కార్యకర్తలకు సంబంధించిన రేషన్కార్డులుతొలగించారన్నారు. అర్హత ఉన్నా.. వారికి సంక్షేమ పథకాలు అందకుండా చేసేందుకు ఇలా చేశారన్నారు. దీని కారణంగా వారు గత ఐదేళ్లలో ఎంతో నష్టపోయారని.పైగా అర్హత లేని వైసీపీకి చెందిన ఎంతో మందికి తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేశారన్నారు. వారికి అర్హత లేకపోయినా సంక్షేమ పథకాలు తీసుకున్నారని ఇందులో నేటికీ ఎలాంటి మార్పు లేదని వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా వారికి ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. ఇప్పుడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమల్లో కూడా వారికి అన్యాయం జరిగే అవకాశం%స్త్ర% ఉందన్నారు. అందుకే గత వైసీపీ ప్రభుత్వంలో తొలగించిన తెల్ల రేషన్ కార్డులను పునరుద్ధరించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత ఉన్న వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని. అదే సందర్భంలో ఇన్ని రోజులు అర్హత లేకున్నా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి పొందిన వారి కార్డులు తొలగించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు చెప్పిన అన్ని అంశాలు విన్న తర్వాత కచ్చితంగా ఈవిషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు మరియు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్ళి పునరుద్ధరించేలా చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి . మరోవైపు గత ప్రభుత్వంలో లాగా మనం కక్ష సాధింపులకు పోకుండా జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేద్దామని తెలియచేసిన మంత్రి సవిత. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించండి.

### పెండింగ్ పన్నులు వసూలు చేయండి. కమిషనర్ ఎన్.మౌర్యలి



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 28 పల్లె వెలుగు న్యూస్ నగరంలోని మురుగునీటి కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తిరుపతి నగరంలో పారిశుధ్య పనులు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పన్నుల వసూళ్లు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సోమవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అన్ని వినతులను పరిష్కరించాలని అన్నారు. నగరపాలక సంస్థ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న అన్ని పన్నులను వసూలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తున్నట్లు ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధించాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేపట్టాలని అన్నారు. నగరంలో ఎక్కడైనా చెత్త కనిపిస్తే ఆయా ప్రాంతాల్లోని అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు నిర్ణీత సమయంలో సరఫరా చేయాలని అన్నారు. అలాగే డ్రెయినేజీ కాలువల్లో ఎప్పటికప్పుడు మట్టి, చెత్త తొలగించే పనులు చేపట్టాలని అన్నారు. సిసి రోడ్లు నిర్మాణం, డ్రెయినేజీ కాలువల మరమ్మత్తులు చేపట్టాలని ఇంజినీరింగ్



అధికారులను ఆదేశించారు. నగరంలో వీధికుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని వెటర్నరీ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్స్ సేతు మాధవ్, రవి, డి.సి.పి. మహాపతి, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర, ఉద్యానవన శాఖ అధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, డి . ఈ.లు, ఏ.సి.పి.లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించండి

### ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్

కడప ఛీఫ్ బ్యూరో, అక్టోబర్,28 పల్లె వెలుగు న్యూస్ జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ తో పాటు డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, ..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ....ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని.

బద్వేలు మండలం చెన్నాయపల్లికి చెందిన కొండమ్మ తమ ఇల్లు ఎన్. హెచ్. రోడ్డు విస్తరణలో కోల్పోయామని నష్టపరిహారం అందించాలని కోరారు.

ఎర్రగుంట్ఎర్రగుంట్ల మండలం హనుమాన్ గుత్తి చెందిన తనకు 2022 సంవత్సరం నుండి పక్షపాతం ఇబ్బంది పడుతున్నానని ప్రభుత్వం నుండి పింఛన్



ఇప్పించాలని విన్నవించారు.

అట్లూరు మండలం వేమలూరు కు చెందిన జి. యరికాలయ్య తన ఆధీనంలో ఉన్న భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం వరదలలో పోయినవని పట్టాదారు పాసు పుస్తకం కొరకు వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం లో ఏర్పాట్ల పరిశీలన







శ్రీశైలం . అక్టోబర్ 28 . పల్లె వెలుగు న్యూస్

:శ్రీశైల దేవస్థానం లో నవంబరు 2 నుంచి డిసెంబరు 1 వరకు కార్తీకమాసోత్సవాలునిర్వహింపబడనున్నాయి.భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ మాసోత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి.

ఇందులో భాగంగా సోమవారం ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి ఈ. చంద్రశేఖరరెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఆయా ఏర్పాట్లను పరిశీలించారు.ఆలయంలోని క్యూలైన్లు, లడ్డుప్రసాదాల తయారీ, ఆలయ పుష్కరిణి వద్ద లక్షదీపోత్సవం

పుష్కరిణిహారతి ఏర్పాట్లు, పాతాళగంగ వద్ద ఏర్పాట్లు, పార్కింగు ప్రదేశాల ఏర్పాట్లు మొదలైనవాటిని ఇంఛార్జి కార్యనిర్వహణాధికారివారు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీకమాసంలో భక్తులు కోరినన్ని లడ్డుప్రసాదాలు ఇచ్చేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన మేరకు లడ్డుప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.

ముఖ్యంగా శని,ఆది, సోమవారాలు, ప్రభుత్వ సెలవురోజులు, పర్వదినాలలో భక్తులరద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అవసరమైన మేరకు ప్రసాదాల తయారీ ఉండాలన్నారు.

అదేవిధంగా లడ్డు మరియు పులిహోర ప్రసాదాల తయారీలో విధిగా శుచీ శుభ్రతలను

పాటిస్తుండాలని సంబంధీకులను ఆదేశించారు.ప్రసాదాల విక్రయకేంద్రాల క్యూలైన్లలో భక్తులు అధిక సమయం వేచి ఉండకుండా త్వరితగతిగా ప్రసాదాలను అందజేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

లడ్డు ప్రసాదాల తయారీ తరువాత పుష్కరిణిని పరిశీలించారు. లక్షదీపోత్సవం, దశవిధహారతుల కార్యక్రమాన్ని శ్రీస్వామిఅమ్మవార్ల కైంకర్యంగా జరిపించడం జరుగుతోందని, కాబట్టి ఎలాంటిలోపాలు లేకుండా పూర్తి శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహింపజేయాలని ఆలయ విభాగానికి సూచించారు.లక్షదీపోత్సవ నిర్వహణకు వీలుగా పుష్కరిణి పరిసరాలలో ఏర్పాటు చేసే ప్రమిదలను క్రమపద్ధతిగా ఏర్పాటు చేయించాలన్నారు.

అదేవిధంగా కార్యక్రమంలో పుష్కరిణివద్ద శ్రీస్వామి అమ్మవార్లను వేంచేబు చేయించి పూజాదికాలు జరిపేందుకు వేసే వేదికను విశాలంగా ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వారిని ఆదేశించారు.